వక్ఫ్ ఆస్తుల పరిరక్షణకు చర్యలు

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం

వక్ఫ్ ఆస్తుల పరిరక్షణకు తక్షణం చర్యలు తీసుకుంటామని జిల్లా వక్ఫ్ బోర్డ్ ఇన్‌స్పెక్టర్ మహమ్మద్ షఫీయుల్లా తెలిపారు. జిల్లా వక్ఫ్ బోర్డ్ కమిటీ తొలి సమావేశం శనివారం నిర్వహించారు. జిల్లా చైర్మన్ మహ్మద్ ఆరిఫ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లాకు చెందిన డైరెక్టర్లందరూ పాల్గొన్నారు. జిల్లాలో అన్యాక్రాంతమైన వక్ఫ్ బోర్డ్ ఆస్తులను తిరిగి ఎలా స్వాధీనం చేసుకోవాలి, మసీదులు, దర్గాలు ఇతర సంస్థలకు సంబంధించి ఆదాయ మార్గాలను ఏరకంగా పెంపొందించాలన్న దానిపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా త్వరలోనే జిల్లావ్యాప్తంగా ఉన్న అన్ని వక్ఫ్ బోర్డ్‌లకు సంబంధించిన ఆస్తులను ప్రత్యక్షంగా పరిశీలించి నివేదిక రిపొందించాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో వజీరుద్దీన్, సత్తార్ బాషా, షేక్ అహ్మద్, పఠాన్ రహీం, జఫ్రుల్లా ఖాన్ పాల్గొన్నారు.

రాగి మాల్ట్ సరే.. కేటాయింపులేవీ..

- అర్ధాకలితో మిడ్డే మీల్స్ వర్కర్స్
- కనీస వేతనమూ దక్కని దుస్థితి
- ధరలు పెరిగినా పెరగని బిల్లులు
- 20న విజయవాడలో మహాధర్నా

భారంగా మారనున్న రాగిమాల్ట్ పంపిణీ

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం ప్రతినిధి

పాఠశాల విద్యార్థులకు రాగి మాల్ట్ పెట్టాలనే ఆలోచనను స్వాగతిస్తున్నామని అయితే, పిండి మాత్రమే ఇస్తే ఎలా అనే ప్రశ్న మధ్యాహ్న భోజన కార్మికులలో వ్యక్తమవుతోంది. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పేద, మధ్యతరగతి పిల్లలకు మధ్యాహ్న భోజనం వండి పెట్టి ఆకలితీర్చే మధ్యాహ్న భోజన కార్మికులు ఇప్పటికే అర్ధాకలితో కాలం వెళ్లదీస్తున్నారు. ప్రభుత్వం కొత్త నిర్ణయాలు చేస్తున్నప్పటికీ ఆ దిశగా కేటాయిపులు లేకపోవటం గోరుచుట్టుపై రోకలిపోటులా మారుతోంది. పాఠశాలల సెలవులు మినహా నెలంతా వండి పెట్టినా వారికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రూ.3000 మించి ఇవ్వడం లేదు. జిల్లాలో ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల్లో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు ప్రభుత్వం అమలు చేస్తున్న మధ్యాహ్న భోజన పథకంలో ఉమ్మడి జిల్లాలో సుమారు 4500 మంది మధ్యాహ్న భోజన కార్మికులు వండి వడ్డిస్తున్నారు. ప్రాథమిక పాఠశాలల విద్యార్థులకు ఒక్కో విద్యార్థికి వండి పెట్టడానికి అవసరమైన నూనె, పోపు గింజలు, పప్పు, ఉప్పు, చింతపండు, కూరగాయలు, వంట చెరుకు తదితర సామగ్రి కోసం రూ.4.97 పైసలు, హైస్కూల్ విద్యార్థులకు రూ.7.45 పైసలు ప్రభుత్వం చెల్లిస్తోంది.

ఈ నెల 20న విజయవాడలో ధర్నా

మధ్యాహ్న భోజన పథకం కార్మికులకు కనీస వేతనం రూ.12,000 చెల్లించాలి. పెరిగిన ధరలకు అనుగుణంగా ఛార్జీలు పెంచాలి. రాగిజావ పంపిణీ కోసం అదనపు పనిగంటలు చేయాల్సి వస్తుంది. తగినవంట పాత్రలు అందజేయాలి. మెనూ ఛార్జీలు రూ.20లకు పెంచాలి. ప్రతి నెలా 5వ తేదీలోపు వేతనాలు, బిల్లులు చెల్లించాలి. రాజకీయ వేధింపులు ఆపాలి. ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలి. ఈ నెల 20న విజయవాడలో జరిగే రాష్ట్ర ధర్నాకు మిడ్‌డే మీల్స్ కార్మికులు తరలి రావాలి.

- బి.రాజులోవ, సిఐటియు జిల్లా కార్యదర్శి, తూర్పు గోదావరి.

రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు రాగిజావ పంపిణీ చేయాలని తెలిపింది. రాగి జావ తయారీ చేసి పంపిణీ చేయాలంటే ఉదయం 7 గంటలకే మిడ్‌డే మీల్స్ కార్మికులు స్కూళ్లకు చేరుకోవాలి. ఫలితంగా అదనంగా మరో 3 గంటలు పని భారం పడుతోంది. మధ్యాహ్న భోజనం పథకం అమలుకు కనీసం ప్రాథమిక పాఠశాలలో రూ.15, హైస్కూల్ విద్యార్థులకు రూ.20 చెల్లించాలని కార్మికులు కోరుతున్నా ప్రభుత్వం పెడ చెవిన పెడుతోంది. గడిచిన నాలుగేళ్లలో నిత్యావసర సరుకులు, కూరగాయలు సుమారు 50 శాతానికి పైగా ధరలు పెరిగాయి. ప్రాథమిక పాఠశాలల విద్యార్థులకు 100 గ్రాములు, హైస్కూల్ విద్యార్థులకు 150 గ్రాముల చొప్పున బియ్యం సరఫరా చేస్తారు. వారంలో సోమ, బుధ, శుక్రవారాల్లో మూడు రోజులపాటు కోడిగుడ్డు కూడా ఉడికించి ఇవ్వాల్సి ఉంటుంది. మార్కెట్‌లో నిత్యావసర వస్తువుల ధరలు పెరిగినా ఒక్కో విద్యార్థి కోసం ఇచ్చే డబ్బు మాత్రం పెంచడం లేదు. కట్టెల పొయ్యి వాడొద్దని చెబుతూనే ప్రత్యామ్నాయంగా సబ్సిడీపై వంటగ్యాస్ అందించకుండా ఇబ్బందులకు గురి చేస్తోంది. ఈ పథకం నిర్వహణకు అప్పులు చేసి ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నామని వాపోతున్నారు.

ఇబ్బందులకు గురి చేస్తున్న ఎస్ఎంసి కమిటీలు

వైసిపి ప్రభుత్వం అధికారంలోకి రాగానే జగనన్న గోరుముద్ద పేరుతో మెనూ మార్పులు చేసింది. ఆ మార్పులు తగినట్లుగా బిల్లులు పెంచలేదు. మరోవైపు ఎస్ఎంసి కమిటీలను నియమించింది. ఈ కంపెనీలో రాజకీయ జోక్యం పెరగడంతో మధ్యాహ్న భోజన కార్మికుల ఆక్రమణల తొలగింపులు, పని ప్రదేశాల్లో ఇబ్బందులకు గురి చేయడం సర్వసాధారణంగా మారాయి. నాణ్యత తగ్గినా, కూరలు, పప్పులు సరిపోయినంత ఇవ్వకున్నా ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ప్రాథమిక స్థాయి పిల్లలకు ఒక్కొక్కరికి ప్రభుత్వం వంద గ్రాముల బియ్యం ఇస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల పిల్లలు అల్పాహారం తీసుకునే అలవాటు లేకపోవడం అందుకు వారి కుటుంబ ఆర్థిక పరిస్థితులు సహకరించకపోవడంతో మధ్యాహ్న భోజనంపైనే ఆధారపడుతున్నారు. అలాంటి విద్యార్థులకు ప్రభుత్వం ఇస్తున్న వంద, 150 గ్రాముల బియ్యం సరిపోకపోవడం, అదనంగా ఎస్ఎంసి కమిటీ సభ్యులు అక్కడే భోజనం చేయడం ఫలితంగా కొన్నిచోట్ల భోజనం సరిపోవడం లేదు. ప్రభుత్వమే విద్యార్థులకు అవసరమైన బియ్యం సరఫరా చేస్తున్నా హమాలీ ఛార్జీలు మధ్యాహ్న భోజన కార్మికులే భరించుకోవాల్సిన పరిస్థితులు ఉన్నాయి.

నెలల తరబడి బకాయిలతో ఆర్థికంగా ఇబ్బందులు

నెలల తరబడి బకాయిలు చెల్లించకపోవటంతో ఆర్థికంగా ఇబ్బందులు తప్పటం లేదు. మధ్యాహ్న భోజనం వండేందుకు ప్రభుత్వం గ్యాస్ సరఫరా చేయాలని, మెస్ ఛార్జీలు కాకుండా వంట సరుకులు కూడా సరఫరా చేయాలని కొన్నేళ్లుగా కోరుతున్నా ప్రభుత్వం సానుకూలంగా స్పందించడం లేదు. మధ్యాహ్న భోజన కార్మికుల్లో చాలామంది అస్తమా, ఎలర్జీలాంటి వ్యాధులతో బాధ పడుతున్నారు. ప్రభుత్వం వంట గ్యాస్ సబ్సిడీపై సరఫరా చేయాలని కొన్నేళ్లుగా కోరుతున్నా సానుకూలంగా స్పందించడం లేదు. మూడు, నాలుగు నెలలకు ఒకసారి బిల్లులు రాని పరిస్థితుల్లో మధ్యాహ్న భోజన కార్మికులు ఇంటి నుంచి పెట్టుబడి పెట్టి వండి వడ్డించాల్సి వస్తోంది. గౌరవ వేతనం మండల విద్యాధికారి ఖాతాలో జమవుతాయి. ఎంఇఒ జిల్లా అధికారులకు బిల్లును పంపగా అక్కడ నుంచి రాష్ట్ర ఫైనాన్స్ విభాగానికి వెళ్తాయి. నిధుల లభ్యతనుబట్టి ఫైనాన్స్ క్లియరెన్స్ అందితే వీరికి మూడు, నాలుగు నెలలకొకసారి డబ్బు చెల్లిస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి తమ వేతనాన్ని పెంచడంతో పాటుగా సరుకుల ఛార్జీలను పెంచాలని మధ్యాహ్న భోజన కార్మికులు కోరుతున్నారు.

ఇంటర్ పరీక్షల్లో మాల్ ప్రాక్టీస్ కేసు

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం ప్రతినిధి

ఇంటర్మీడియెట్ రెండో సంవత్సరం ఇంగ్లీషు పరీక్షలో ఒక విద్యార్థి మాల్ ప్రాక్టీస్‌కు పాల్పడడాన్ని గమనించిన అధికారులు శనివారం కేసు నమోదు చేశారు. ఉమ్మడి జిల్లాలో 140 కేంద్రాల్లో ఇంటర్మీడియెట్ రెండో సంవత్సరం ఇంగ్లీషు పరీక్షలను నిర్వహించారు. కాకినాడలోని శ్రీవికాస్ జూనియర్ కాలేజీలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రంలో మాల్ ప్రాక్టీస్ ఘటన చోటు చేసుకుంది. ఈ సందర్భంగా ఆర్ఐఒ జివిఎస్ఎల్ నర్శింహం మాట్లాడుతూ విద్యార్థులు పరీక్ష రాసేందుకు వినియోగించే రైటింగ్ ప్యాడ్‌లపై ఏమైనా రాసి ఉంటే అనుమతించ బోమని హెచ్చరించారు. రాతలు లేనివి మాత్రమే పరీక్షలకు అనుమతిస్తామని అన్నారు. ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలో ఇంగ్లీషు పరీక్షలకు 40,364 మంది విద్యార్థులకు గానూ 39,119 మంది హాజరైనట్లు తెలిపారు. 1,245 మంది గైర్హాజరు అయినట్లు పేర్కొన్నారు. వొకేషనల్ పరీక్షలకు 4,638 మందికి గానూ 4,384 మంది హాజరయ్యారని 254 మంది గైర్హాజరైనట్టు తెలిపారు. అన్ని స్క్వాడ్‌లు 81 పరీక్షా కేంద్రాలను పరిశీలించినట్లు వెల్లడించారు.

నల్లజర్లలో నిరసన తెలుపుతున్న విశ్రాంత ఉద్యోగులు

సమస్యలపై విశ్రాంత ఉద్యోగుల నిరసన

ప్రజాశక్తి -దేవరపల్లి, నల్లజర్ల

పలు సమస్యలపై ఎపి స్టేట్ గవర్నమెంట్ రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యాన శనివారం నిరసన చేపట్టారు. పప్పు వెంకట రామారావు అధ్యక్షతన నిర్వహించిన ఈ సమావేశంలోకార్యదర్శి బండి సూర్య ప్రకాశరావు మాట్లాడుతూ విశ్రాంత ఉద్యోగులకు మందులు లేకుండా పూటగడవని పరిస్థితి కాబట్టి ప్రభుత్వం ప్రతినెలా ఒకటో తేదీనే పెన్షన్ చెల్లించాలని, జులై 2018 నుంచి ఇవ్వాల్సిన డిఆర్ బకాయిలను వెంటనే చెల్లించాలని, 2020 ఏప్రిల్ నుంచి పిఆర్‌సి బకాయిలను చెల్లించాలని, పెండింగ్‌లో ఉన్న మూడు విడతల డిఆర్ మంజూరు చేయాలని, ఇహెచ్ఎస్ కార్డులపై నగదు రహిత వైద్యం అందించాలని, అడిషనల్ క్వాంటం ఇంక్రిమెంట్లు పాత స్లాబ్‌లను పునరుద్ధరించాలని, సర్వీస్ పెన్షనర్ భార్య చనిపోయిన సందర్భంలో ఫ్యూనరల్ చార్జెస్ చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేట్ అధ్యక్షులు సయ్యద్ అలీ కోశాధికారి యలమాటి సత్యనారాయణ, సంయుక్త కార్యదర్శి ఈడుపుగంటి నాగేశ్వరరావు, జిల్లా ఇసి మెంబర్ సుగుణలత, ఎస్.రామారావు, ఈడ్పుగంటి బేబీ సరోజిని, వీరవల్లి శేషమణి పాల్గొన్నారు. నల్లజర్లలో సంఘం మండల అధ్యక్షులు ఐవి సత్యం మాట్లాడుతూ పెరిగిన ధరలకు అనుగుణంగా ఇవ్వాల్సినకరువు భత్యం, పిఆర్‌సి ఎరియర్స్‌తో పాటు, అనేక ఆర్థిక సమస్యలు తీరక పెన్షనర్స్ ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు, ఎస్.ఎం.అలీ సాహెబ్. ప్రధాన కార్యదర్శి ఉన్నమట్ల వెంకటేశ్వరరావు, కోశాధికారి ప్రభుదాసు, జాయింట్ సెక్రెటరీ బాలయ్య, వైస్ ప్రెసిడెంట్ కెజెడివి.ప్రసాద్, దత్తు సుబ్రహ్మణ్యేశ్వర రావు, నక్కలపూడి ప్రతాప్ పాల్గొన్నారు.

నిరుద్యోగ యువతకు శిక్షణ, ఉపాధి

ప్రజాశక్తి -ధవళేశ్వరం

ఎపి రాష్ట్ర నైపుణ్యాభివద్ధి సంస్థ, ప్రభుత్వ ఐటిఐ, నాక్ ఆధ్వర్యాన నిరుద్యోగ యువతకు శిక్షణ, ఉపాధి కల్పిస్తున్నట్టు జిల్లా నైపుణ్యాధికారి ఎం.కొండలరావు ఒక ప్రకటనలో తెలిపారు. డొమెస్టిక్ డాటా ఎంట్రీ ఆపరేటర్, అసిస్టెంట్ బ్యూటీ థెరపిస్ట్, అసోసియేట్ ఎలక్ట్రీషియన్స్, సర్వేయర్ ఎయిడ్, అసిస్టెంట్ టెక్నీషియన్, సిసి టివి, స్వీయింగ్ మెషీన్ ఆపరేటర్ (స్త్రీలకు), అసెంబ్లీ ఆపరేటర్, ఆర్ఎసి ఫిట్టర్ వంటి కోర్సుల్లో శిక్షణ ఉపాధి కల్పిస్తున్నట్టు తెలిపారు. వివరాలకు రాజమండ్రి అర్బన్‌లో 9133912947, రూరల్‌లో 9063648365, రాజానగరంలో 9959967534, అనపర్తిలో 9550882754, గోపాలపురంలో 8499943366, కొవ్వూరులో 7306232373, నిడదవోలులో 9676052454 నెంబర్లలో సంప్రదించాలన్నారు. 10వ తరగతి నుంచి డిగ్రీ లేదా పిజి చేసిన వారు అర్హులన్నారు.

'వాషీ' సేవలు ప్రశంసనీయం

ప్రజాశక్తి-కడియం

వాషీ సంస్థ చేస్తున్న సేవలు ప్రశంసనీయమని వైసిపి నాయకులు గిరిజాల బాబు అన్నారు. హెచ్‌డిబిఎఫ్ఎస్, వాషీ ఇన్స్టిట్యూట్ ఆధ్వర్యంలో కడియం ఉన్నత పాఠశాలలో హెచ్ఎం టి.సత్యనారాయణ అధ్యక్షతన శనివారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బాబు మాట్లాడుతూ మండలంలోని అనేక ప్రభుత్వ పాఠశాలలకు మరుగుదొడ్లు, హ్యాండ్ వాష్, ప్రహరీల నిర్మాణం చేపట్టారని సంస్థ చేస్తున్న పనులను అభినందించారు. ఎంఇఒ లజపతిరాయ్ మాట్లాడుతూ, పది శాతం నిధులు దాతలు ఇస్తే 90 శాతం సంస్థ భరించి మండలంలో అనేక పనులు చేశారని తెలిపారు.

హౌసింగ్ కాలనీలో గృహ దినోత్సవం

ప్రజాశక్తి - ఉండ్రాజవరం

మండలంలోని కె.సావరం జగనన్న హౌసింగ్ కాలనీలో శనివారం గృహ దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ ఎ.శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రతి లబ్ధిదారునికీ ఇంటి నిర్మాణానికి 20 టన్నుల ఇసుకను ఉచితంగా అందజేస్తున్నట్లు తెలిపారు. ఇఒపిఆర్‌డి ముత్యం వీరాస్వామి నాయుడు మాట్లాడుతూ కె.సావరంలో 106 ఇళ్లు మంజూరయ్యాయని, వారిలో కేవలం 35 మంది లబ్ధిదారులు మాత్రమే ఇళ్ల నిర్మాణం ప్రారంభించారని చెప్పారు. నిర్మాణం ప్రారంభించని వారిని చైతన్యవంతులను చేసేందుకు, నిర్మాణాన్ని వేగవంతం చేసేందుకు ఈ సమావేశం నిర్వహించినట్లు తెలిపారు. హౌసింగ్ ఎఇ ఎం.విక్టర్‌బాబు మాట్లాడుతూ ప్రతి ఇంటికీ 485 కిలోల స్టీల్‌ను తక్కువ ధరకు అందజేస్తామన్నారు.

ధవళేశ్వరం పోలీస్ స్టేషన్ జలమయం

ప్రజాశక్తి - ధవళేశ్వరం

తుపాను కురుస్తున్న వర్షాలతో ధవళేశ్వరంలో కురిసిన వర్షానికి పోలీస్ స్టేషన్, రథం వీధి రోడ్లు జలమయమయ్యాయి. రోడ్డు ఎక్కడ ఉందో డ్రైనేజ్ ఎక్కడ ఉందో తెలియక వాహనదారులు ఇబ్బంది పడ్డారు.

పిడుగు పడి కొబ్బరి చెట్టు దగ్ధం

ప్రజాశక్తి-గోపాలపురం

మండలంలోని కొవ్వూరుపాడు గ్రామంలో ఒక ఇంటి ఆవరణలో ఉన్న కొబ్బరి చెట్టుపై పిడుగు పడి దగ్ధమైంది. శనివారం సాయంత్రం సుమారు 6 గంటల ప్రాంతంలో ఉరుములు, భారీ శబ్దంతో పిడుగు పడటంతో ఆ గ్రామ లోని ప్రజలు భయభ్రాంతులకు గురయ్యారు.

లోక్ అదాలత్‌లో 8 కేసుల పరిష్కారం

ప్రజాశక్తి-కొవ్వూరు రూరల్

మండల లీగల్ సర్వీసెస్ కమిటీ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన ప్రత్యేక లోక్ అదాలత్‌లో 8 కేసులు పరిష్కరించినట్టుకొవ్వూరు 9వ అదనపు జిల్లా జడ్జి పి.అన్నపూర్ణ తెలిపారు. ఈ లోక్ అదాలత్‌లో కుటుంబ తగాదాలకు సంభందించి 8 కేసులు పరిష్కరించినట్లు ఆమె తెలిపారు. సిటింగ్ బెంచ్ న్యాయ మూర్తులుగా ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి కే.వెంకటేశ్వర రావు, ఫస్ట్ అడిషనల్ జుడిషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ కె.శారదాంబ వ్యవహరించినట్టు జిల్లా జడ్జి పి.అన్నపూర్ణ తెలిపారు.

సావరంలో స్వమిత్వ సర్వే

ప్రజాశక్తి - ఉండ్రాజవరం

రైతులు, గృహ యజమానులు తమ భూములు, ఇళ్లకు ఎటువంటి ఖర్చు లేకుండా చట్టపరమైన యాజమాన్య పత్రాలను స్వమిత్వ సర్వే ద్వారా పొందవచ్చని అసిస్టెంట్ డైరెక్టర్ పూజారి లక్ష్మణరావు అన్నారు. గ్రామంలో శనివారం నిర్వహించిన సర్వే పనులను ఆయన ధృవీకరించారు. ఈ సందర్భంగా సర్వే పనులకు ప్రజలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట సర్వేయర్ కె.నాగేంద్ర, ఇఒపిఆర్‌డి ముత్యం వీరాస్వామి నాయుడు పాల్గొన్నారు.

సేవలకు చిరునామా 'ఊమ్స్'

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

సేవలకు చిరునామాగా నిలుస్తోంది ఊమ్స్(ఒఎన్‌జిసి ఆఫీసర్స్ మహిళా సమితి). అవసరంలో ఉన్న వారికి సహాయం చేయడం అనే నినాదంతో ఈ సంస్థ పనిచేస్తుంది. పలు సేవా కార్యక్రమాల్లో తనదైన ముద్ర వేస్తోంది. తాజాగా కస్తూరిబాయి మహిళా సమాజం (వృద్ధాశ్రమం)లో 105 మందికి బెడ్‌షీట్లు, గ్రైండర్లు, క్యాస్రోల్, సబ్బులు, షాంపూలు పంపిణీ చేశారు. ఈ సాయం పట్ల వృద్ధులు హర్షం వ్యక్తం చేశారు. తమ సమస్యలను తీరుస్తున్న ఊమ్స్‌కు ధన్యవాదాలు తెలిపారు. 'హృదయాళం' ఉచిత స్పెషల్ స్కూల్‌లో 50 మంది వికలాంగ పిల్లల కోసం కుర్చీలు, రిఫ్రిజిరేటర్‌ను అందించారు. చిన్నారులందరికీ వ్యక్తిగత పరిశుభ్రత కిట్‌లను పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఉపాధ్యాయులు, సిబ్బంది ఊమ్స్‌కు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే జియాన్ బ్లైండ్ స్కూల్‌కు గ్రైండర్, క్యాస్రోల్, స్టీల్ సామగ్రి, వాటర్ కంటైనర్, నిత్యావసర వస్తువులను అందించారు. అలాగే పలుకు చెవిటి మూగ పిల్లల పాఠశాలకు రిఫ్రిజిరేటర్‌ను, ఇతర సామగ్రిని అందించారు. వ్యాఖ్యాత సాయంతో ఊమ్స్ బృందం చిన్నారులతో కాసేపు ముచ్చటించింది. పాఠశాలలో సౌండ్ ల్యాబ్‌ను పరిశీలించింది. అలాగే కస్తూరిబా బాలికల పాటశాలకు స్పీకర్లు, మైక్రోఫోన్‌లతో కూడిన సౌండ్ సిస్టమ్‌ను అందించింది. ఈ సందర్భంగా ఊమ్స్ అధ్యక్షులు అనుదా నారాయణ్‌కు, సభ్యులకు ఉపాధ్యాయులు కృతజ్ఞతలు తెలిపారు. రెండు రోజుల పాటు వివిద సేవాకార్యక్రమంలో పాల్గొన్న సభ్యులకు ఊమ్స్ అధ్యక్షులు అనుదా నారాయణ్ కృతజ్ఞతలు తెలిపారు.

రిఫ్రిజిరేటర్ అందిస్తున్న ఊమ్స్ అధ్యక్షులు అనుదా, సిబ్బంది

రాష్ట్రంలో అప్రజాస్వామిక పాలన

ప్రజాశక్తి-గోపాలపురం

రాష్ట్రంలో అప్రజాస్వామ్యక పాలన నడుస్తోందని జనసేన పార్టీ నియోజకవర్గ నాయకులు దొడ్డిగర్ల సువర్ణ రాజు అన్నారు. శనివారం గోపాలపురం ప్రెస్ క్లబ్ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో సువర్ణ రాజు మాట్లాడారు. జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ తెలిపిన విధంగానే ఎంఎల్‌సి ఫలితాలు వచ్చాయన్నారు. ఆయన పిలుపుమేరకు మూడు ప్రాంతాల్లో 108 నియోజకవర్గాలలో చదువుకున్న వారు, ఉద్యోగులు ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఓట్లు వేశారన్నారు. 2024లో ప్రజా తీర్పు ఏ విధంగా ఉంటుందో ఎంఎల్‌సి ఎన్నికలు తేల్చాయన్నారు. సిఎం జగన్ అప్రజాస్వామిక దుర్మార్గపు పాలనకు 2024లో ప్రజలు తగిన బుద్ధి చెబుతారని ఆయన అన్నారు. పోలనాటి రాజేంద్ర, కట్నం గణేష్, చలసాని బాపిరాజు, వడ్డే రామలీల, నాయకులు గద్దెడ సత్యనారాయణ, వీర మళ్ళ శాంతి, పోలనాటి నాని పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న సువర్ణ రాజు

వైద్య ఖర్చుల కోసం సాయం

ప్రజాశక్తి-తాళ్లపూడి

విద్య వైద్య ఆర్థిక అవసరాల కోసం ఎదురుచూస్తున్న ప్రతి ఒక్కరూ అన్నివేళలా మానవతా సేవా సంస్థను ఆశ్రయించవచ్చుని సంస్థ మండల అధ్యక్షులు జోడాల వెంకటేశ్వరరావు అన్నారు. తాళ్లపూడికి చెందిన విద్యార్థి వెంకట్రావు ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురి కావడంతో విద్యార్థి వైద్య ఖర్చుల రూ.ఐదు వేల ఆర్థిక సాయాన్ని శనివారం అందజేసింది. ఈ కార్యక్రమంలో అధ్యక్షునితోపాటు రీజనల్ చైర్మన్ వి.చంద్రయ్య, ఇసి మెంబర్ సనపల రాజశేఖర్, పూర్వపు అధ్యక్షుడు అప్పన గుప్త, సంస్థ పాలకవర్గం ఎస్.సుబ్బారావు, పి.దుర్గాప్రసాద్, సిహెచ్.శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఈనిక దశలో వరి పంట

ప్రజాశక్తి చాగల్లు

మండలంలో 8100 ఎకరాల్లో వరి పంట ఈనిక దశలో ఉందని మండల వ్యవసాయ శాఖ అధికారి కొయ్యలమూడి వేణుగోపాల కృష్ణ తెలిపారు. మండలంలో ఎక్కువమంది ఎంటియు 1121 రకం 95 శాతం సాగు చేస్తున్నారని చెప్పారు. ముప్వు పడకుండా ఫోర్ జి కార్టాఫ్ హైడ్రోక్లోరైడ్ గుళికలు వేసుకోవాలని సూచించారు. బాగా కుమలనివ్వకూడదని సూచించారు. ఏప్రిల్ మొదటి వారంలో ధాన్యం కొనుగోలుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు.

ప్రభుత్వ పాఠశాలల్లో ఉత్తమ బోధన

ప్రజాశక్తి-తాళ్లపూడి

ఉత్తమమైన విద్యాబోధన అందిస్తున్న ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకుంటూ ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని రెవెన్యూ కార్యాలయ గణాంక అధికారి జోడాల వెంకటేశ్వరరావు అన్నారు. తాళ్లపూడి పరిసర గ్రామాల్లోని పాఠశాలలో 25 మంది విద్యార్థులకు రూ.మూడు వేల విలువైన స్టడీ మెటీరియల్‌ను శనివారం ఆయన అందజేశారు. తాను, తన భార్య కూడా ప్రభుత్వ, పాఠశాల హాస్టల్లో చదువుకుని ఉన్నత స్థానంలో ఉన్నామన్నారు.

కార్టూ'నిజం'

వర్మీ కంపోస్టు తయారీపై దృష్టి పెట్టాలి

కడియం : చెత్త నుంచి సంపద సష్టించే కేంద్రాల నిర్వహణకు గ్రామ పంచాయతీలు తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా పంచాయతీ అధికారిణి పి.జగదాంబ సూచించారు. మండలంలోని వేమగిరి చెత్త నుంచి సంపద తయారు చేసే కేంద్రాన్ని ఆమె శనివారం పరిశీలించారు. అక్కడ వర్మీ కంపోస్ట్ తయారీ విధానాన్ని, విక్రయాల తీరుతెన్నులను గ్రామ కార్యదర్శి కె.రాజశేఖర్‌ను ఆరా తీసారు. ఈ సందర్భంగా డిపిఒ మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా ఈ వర్మి కంపోస్టు తయారీపై ప్రత్యేక దృష్టి పెట్టామన్నారు.

ఎంఎల్‌సి ఫలితాలు ప్రభుత్వానికి గుణపాఠం

ఉత్తరాంధ్ర రాయలసీమ పట్టభద్రుల ఎంఎల్‌సి ఎన్నికలు వైసిపి ప్రభుత్వానికి చెంపపెట్టు అని పలువురు చెప్పారు. ఎంఎల్‌సి ఎన్నికల్లో టిడిపి అభ్యర్థుల విజయంపై పలుచోట్ల హర్షాతిరేకాలు వ్యక్తం చేశారు.

ప్రజాశక్తి-యంత్రాంగం

దేవరపల్లిలో గోపాలపురం మాజీ ఎంఎల్ఎ ముప్పిడి వెంకటేశ్వర్లు మాట్లాడారు. ప్రతి జనవరిలో జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తానని మాట ఇచ్చి నిరుద్యోగులను సిఎం వైఎస్.జగన్ మోసం చేశారన్నారు. ఈ కార్యక్రమంలో కె.రవికుమార్ పాల్గొన్నారు. **ఉండ్రాజవరం** ఎంఎల్‌సి ఎన్నికల్లో టిడిపి విజయంపై పార్టీ నాయకులు అక్కిన సుధీర్ విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. పెండ్యాల గోవిందరావు, వాకలపూడి సత్యనారాయణ పాల్గొన్నారు. **గోకవరం** దేవీచౌక్ సెంటర్ వద్ద, అక్కడ ఉన్న వారికి స్వీట్లు పంచిపెట్టారు. పాలూరి బోసుబాబు, గునిపే భరత్, పోసిన ప్రసాద్, మోటపర్తి ఆనంద్, కొంగారపు రాజు, మండిగ గంగాధర్, ద్వారంపూడి శ్రీను, బత్తుల సత్తిబాబు పాల్గొన్నారు. **కడియంలో** టిడిపి కార్యాలయంలో ఎంపిపి వెలుగుబంటి ప్రసాద్, ఎం.సత్యనారాయణ, అన్నందేవుల చంటి, చెల్లుబోయిన శ్రీనివాస్, పితాని శివరామకష్ణ, వాసంశెట్టి నాగబాబు, ముమ్మిడిదేవి నాగేశ్వరరావు, శీలం రవి, షేక్ సిద్దయ్య, అయ్యప్ప, బొరుసు వెంకటేశ్వరరావు, మర్రెడ్డి రమేష్, పాలపర్తి ప్రకాష్, గోరు వీర నాగేశ్వరావు, జోగి చక్రవర్తి, వి.బాలాజీ, దంగేటి శ్రావణ్ పాల్గొన్నారు.

కమ్యూనిటీ భవన నిర్మాణానికి నిధులు

ప్రజాశక్తి- గోకవరం

మండలంలోని పెంటపల్లిలో బిసి కమ్యూనిటీ భవన పునర్నిర్మాణానికి ఎంపిపి సుంకర శ్రీవల్లి రూ.2 లక్షలు మంజూరు చేశారు. పనులకు శనివారం శంకుస్థాపన చేశారు. కమ్యూనిటీ భవనానికి ఎంఎల్ఎ జ్యోతుల చంటిబాబు ఆదేశాలతో అదనపు నిధులను కేటాయించారు. ఎంపిటిసి పాటి నాగమణి, గండికోట వెంకటరమణ సమక్షంలో శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో సుంకర వీరబాబు, వరసాల ప్రసాద్, పార్టీ మండల కన్వీనర్ పాటి రాంబాబు, గండికోట రామకృష్ణ, సీనియర్ నాయకులు కర్రి సూరారెడ్డి, తొట్టా సత్యనారాయణ, దంగేటి వెంకట రత్నం, కర్రి శివరామకృష్ణ, కర్రి రత్నంరాజు పాల్గొన్నారు.

ఉగాదికి ఆశ్రం ఆసుపత్రిలో ఉచిత ఆపరేషన్లు

ప్రజాశక్తి-నల్లజర్ల

ఉగాదిని పురస్కరించుకుని ఏలూరు ఆశ్రం ఆసుపత్రిలో ఉచితంగా ఆపరేషన్లు, వైద్య సేవలు అందించాలని నిర్ణయించినట్టు ఆసుపత్రి సీనియర్ మేనేజర్ ఉల్లి రమేష్‌బాబు తెలిపారు. శనివారం నల్లజర్లలో ఆయన మాట్లాడుతూ, పేద, నిరుపేద, మధ్య తరగతి ప్రజలందరికీ లాభాపేక్ష వీడి పలు ప్రత్యేక సందర్భాల్లో ఉచిత వైద్య సేవలు అందించడంలో ఎప్పుడూ ముందు వరుసలో ఉంటామన్నారు. ఆశ్రం ఆసుపత్రిలో 22వ తేదీ లోపు అప్పాయింట్‌మెంట్ తీసుకున్న వారికి వైద్యుల సలహా మేరకు ఉచితంగా ఆపరేషన్లు నిర్వహిస్తామన్నారు. వైద్యుల సూచన మేరకు ఆసుపత్రిలో చేరిన వారికి ఉచితంగానే కొన్ని రకాల రక్త పరీక్షలు, ఎంఆర్ఐ, సిటి స్కాన్ చేస్తామన్నారు. ఈ అవకాశాన్ని అందరూ వినియోగించుకోవాలని సూచించారు.

నేరాలు ఘోరాలు

కాలేజీ పైనుంచి విద్యార్థిని తోసివేత

తీవ్ర గాయాలతో ఆసుపత్రిలో చికిత్స

ప్రజాశక్తి -అయినవిల్లి

ఒక విద్యార్థిని తోటి విద్యార్థులు నర్సింగ్ కాలేజీ పైఅంతస్తు నుంచి తోసి వేసిన సంఘటన అంబేద్కర్ కోనసీమ జిల్లా అయినవిల్లి మండలంలోని ముక్తేశ్వరంలోని నర్సింగ్ కళాశాలలో శనివారం చోటు చేసుకుంది. బాధితురాలు తెలిపిన వివరాల ప్రకారం.. కొత్తపేటలోని పలివెలకు చెందిన బూసి పల్లవి ముక్తేశ్వరం వైవిఎస్ అండ్ బిఆర్ఎం నర్సింగ్ కాలేజీలో ఫస్టియర్ చదువుతోంది. శుక్రవారం రాత్రి హాస్టల్ గదిలో తోటి విద్యార్థులతో డబ్బుల విషయమై వాగ్వి వాదం చోటు చేసుకుంది. శనివారం పల్లవి ఉదయం బ్రష్ చేసుకుంటూ తనను పై అంతస్తు నుంచి వెనుక నుంచి గెంటి వేశారని విద్యార్థిని తెలిపింది. తీవ్రంగా గాయపడిన ఆమెను అమలాపురం ఆసుపత్రిలో చేర్పగా చికిత్స పొందుతోంది. ఎస్ఐ ఎస్.నాగేశ్వరరావు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

ఉరేసుకుని రోగి ఆత్మహత్య

ప్రజాశక్తి - కాకినాడ క్రైమ్

కాకినాడ ప్రభుత్వ సామాన్య ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగి శనివారం ఫ్యానుకు ఉరివేసుకొని చనిపోయినట్టు కాకినాడ వన్‌టౌన్ పోలీసులు తెలిపారు. సామర్లకోటకు చెందిన చక్కిడాల వెంకట రమణ ఆస్మా వ్యాధితో బాధ పడుతున్నాడని రెండు రోజుల క్రిందట కాకినాడ ప్రభుత్వ హాస్పిటల్లో జాయిన్ చేశారు. అయితే అతను అనుకోకుండా ఫాన్‌కు ఉరివేసుకొని చనిపోయి ఉండడం సిసి కెమెరాలో గమనించిన ఆస్పత్రి సిబ్బంది వెంటనే కాకినాడ వన్ టౌన్ పోలీసులకు తెలియజేశారు. పోలీసులు కేసు దర్యాప్తు చేపట్టారు. చనిపోయిన వెంకటరమణ ఆస్పత్రిలో జరుగుతున్న సివిల్ కాంట్రాక్ పనుల్లో సూపర్వైజర్ పనిచేస్తున్నాడు. అతనికి ఆస్మా కారణంగా బాగా ఇబ్బంది పడేవాడని, దాని కారణంగా బుధవారం రాత్రి ఇంట్లో కళ్లు తిరిగి పడిపోవడంతో వెంటనే గురువారం ఉదయం హాస్పిటల్లో చేర్పినట్లు తెలిపారు. శుక్రవారం రాత్రి హాస్పిటల్లో తన వద్ద వున్న కొడుకును ఇంట్లో అమ్మ ఒక్కర్తే వుంది గాబట్టి నువ్వు వెళ్లి ఉదయం రమ్మని పంపించారని తెలిపారు. అయితే ఉదయం వచ్చే సరికి ఆయన ఉరివేసుకొని చనిపోయినట్లు తెలిసిందని కొడుకు వాపోయారు. అయితే చని పోవడానికి కేవలం అనారోగ్య సమస్యేనని భావిస్తు న్నారు. కేసును కాకినాడ వన్ టౌన్ సిఐ ఎం.కృష్ణ నేతత్వంలో ఎస్ఐ చిరంజీవి దర్యాప్తు చేస్తున్నారు.

రూ.9.91లక్షల నగదు చోరీ

ప్రజాశక్తి - సామర్లకోట

పట్టణంలో మెహర్ కాంప్లెక్స్ సమీపాన యూనియన్ బ్యాంక్ వద్ద శనివారం పట్టణానికి చెందిన పుట్టా సూరిబాబు అనే వ్యాపారి జూపిటర్ మోటార్ సైకిల్ డిక్కీలో ఉంచిన రూ. 9.91 లక్షల నగదును గుర్తుతెలియని దొంగ అపహరించాడు. బాధితుడు సూరిబాబు ఫిర్యాదుతో పెద్దాపురం సర్కిల్ పరిధిలోని పోలీసు బృందాలు బ్యాంక్ శాఖ సిబ్బంది దొంగ ఆచూకీ కోసం దర్యాప్తును ప్రారంభించారు. బాధితుడు సూరిబాబు తెలిపిన వివరాలు ఇవి.. యూనియన్ బ్యాంక్‌లో నగదు డిపాజిట్ చేసేం దుకు వ్యాపారానికి సంబంధించిన సొమ్ము 9.91 లక్షలు తన జుపిటర్ మోటార్ సైకిల్ డిక్కీలో పెట్టి బ్యాంక్ ఎదురుగా తమ షాపులు వద్ద బండి పెట్టి షాపులోకి వెళ్లి తిరిగి వచ్చేసరికి నగదు మాయమైంద న్నారు.అయితే సమీపంలోని సీసీటీవీ పుటేజీలను పరిశీలించగా తన మోటార్ సైకిల్ ఉంచిన స్థలంలో సీసీ కెమెరాకు అడ్డుగా ఒక ఫ్లెక్సీ బోర్డు ఉండడంతో చోరీ చేసిన వ్యక్తి కెమెరాకు చిక్కలేదని బాధితుడు సూరిబాబు పోలీసులు తెలిపారు. కాగా అనుమాని తులపై మెహర్ కాంప్లెక్స్ సెంటర్ మొదలుకొని స్టేషన్ సెంటర్ వైపు రచన ప్రసన్నాంజనేయ స్వామి ఆలయ వైపు గల అన్ని సీసీటీవీ పుటేజీలను పరిశీలించేందుకు పోలీసులు బందాలుగా విడిపోయి తక్షణమే దర్యాప్తు చర్యలు ప్రారంభించారు. కాగా చోరీ జరిగిన ప్రాంతాన్ని క్రైమ్ డి.ఎస్.పి, పెద్దాపురం సిఐ నయీం తదితరులు పరిశీలించారు. సూరిబాబు ఫిర్యాదు మేరకు స్థానిక సీఐ దుర్గాప్రసాద్ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ఎక్సైజ్ స్టేషన్‌లో తాగుబోతు వీరంగం

ప్రజాశక్తి - ఏలేశ్వరం

పత్తిపాడు ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ ఆవరణలో శనివారం తెల్లవారుజామున తాగుబోతు కత్తితో వీరంగం సష్టించాడు. స్టేషన్ సెంట్రీగా విధులు నిర్వహిస్తున్న ఎస్ చిన్నప్పదొర తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. పెండ్యాల శ్రీను అనే వ్యక్తి శనివారం తెల్లవారుజామున రెండు గంటల ప్రాంతంలో స్టేషన్ గేటు తీయమని కేకలేసాడు అన్నారు. గేటు తీయకపోవడంతో గోడదూకి లోపలికి వచ్చి కత్తితో దాడి చేయడానికి ప్రయత్నించడంతో స్టేషన్ లోపలికి వెళ్లి తలుపులు వేసుకున్నానన్నారు. దీంతో ఆగకుండా ఎక్సైజ్ జీపు అద్దాలు బద్దలు కొట్టి, మోటార్ సైకిల్ అరటి చెట్టును ఇష్టానుసారం కత్తితో నరికి వెనుతిరిగి వెళ్ళిపోయాడని తెలిపారు. ఈ విషయమై ప్రత్తిపాడు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా ఎస్ఐ ఎం పవన్ కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

వృద్ధురాలి మెడలో బంగారం చోరీ

ప్రజాశక్తి - తాళ్లరేవు

కోరంగి పోలీస్ స్టేషన్ పరిధిలోని తాళ్లరేవు మెయిన్ రోడ్డు పై శనివారం ఒక వృద్ధ మహిళ మెడలోంచి ఇద్దరు యువకులు బంగారం చోరీ చేసినట్లు కోరంగి ఎస్ఐ. పి.శ్రీనివాస్ కుమార్ తెలిపారు. శనివారం రాత్రి తాళ్లరేవు లో గల పోస్ట్ ఆఫీస్ వద్ద వృద్ధురాలు నడిచి వెళ్తుండగా ఇద్దరు వ్యక్తులు మోపెడ్ పై ఆమె ఎదురుగా వచ్చి ఆమె మెడలోని బంగారం గొలుసు, నల్లపూసలు లాక్కుని యానం వైపు వెళ్లిపోయారన్నారు. వారిద్దరూ నిక్కర్లు ధరించి ఉన్నారు. మోపెడ్ నడిపే వ్యక్తి ముదురు (ఆకుపచ్చ కావచ్చు) రంగు టి-షర్ట్, వెనుక కూర్చున్న వ్యక్తి నలుపు రంగు టీ షర్ట్ వేసుకున్నట్లు గా గుర్తించారు. ఆచూకీ తెలిస్తే నెంబర్9440796558కు తెలియపరచాలని పోలీసులు పేర్కొన్నారు.

నలుగురిపై బైండోవర్ కేసులు

ప్రజాశక్తి-తాళ్లపూడి

మండలానికి చెందిన ఒక మహిళతో పాటు నలుగురు వ్యక్తులపై బైండోవర్ కేసులు నమోదు చేసి తాళ్లపూడి తహశీల్దార్ టి.రాధిక ఎదుట హాజరపరిచినట్లు ఎస్ఇబి కొవ్వూరు సిఐ వి సత్యనారాయణ శనివారం తెలిపారు. అన్నదేవరపేటకు చెందిన కె.రమణ, తిరుగుడు మెట్టుకు చెందిన వి.గణపతి, తుపాకులగూడెంకు చెందిన ఎస్.సత్యనారాయణ, వేగేశ్వరపురం గ్రామానికి చెందిన కె.వీర వెంకట సత్యనారాయణపై బైండోవర్ కేసు నమోదు చేశామని సీఐ తెలిపారు.

క్రమంగా వ్యతిరేకత.. ఆశల బడ్జెట్ తలకిందులు..

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం ప్రతినిధి

ప్రజల్లో వ్యతిరేకత క్రమ క్రమంగా వ్యక్తమవుతుండటంతో అధికార పార్టీ, అనుయాయులను నైరాశ్యం వెంటాడు తోంది. తాజాగా జరిగిన ఎంఎల్‌సి ఎన్నికల్లో స్థానిక సంస్థల మినహాయిస్తే పట్టభద్రులు, ఉపాధ్యాయ స్థానాల్లో అధికార పార్టీ అభ్యర్థులకు చుక్కెదురైంది. స్వల్ప మెజారిటీతో కొన్ని చోట్ల విజయం వరించినా మరి కొన్ని చోట్ల అపజయం తప్పలేదు. విజయం సాధించిన స్థానాల్లో జరిగిన అక్రమాలపై సర్వత్రా చర్చ నడుస్తోంది. రూ. కోట్లు ఖర్చు చేయటం, దొంగ ఓట్లు చేర్పించటమే ప్రధాన కారణమనే విమర్శలు విన్పిస్తు న్నాయి. ఉద్యోగ, ఉపాధ్యాయ వర్గాల భవిష్య నిధిని హరించి సిపిఎస్ పెన్షన్ విధానాన్ని అధికారంలోకి వచ్చిన వారం రోజుల్లోనే రద్దు చేస్తా, పాత విధానాన్ని అమలు చేస్తామని హామీ ఇచ్చిన విషయం విదితమే.అధికారంలోకి వచ్చి నాలుగేళ్లు అవుతున్నా ఆ హామీ అమలుకు నోచుకోలేదు. హామీని అమలు చేయమని కోరిన ఉపాధ్యా యులపై ప్రభుత్వం, ఉన్నతాధికారులు వేధింపులకు పాల్పడటం పరిపాటిగా మారింది. మరో వైపు ప్రతి ఏటా జాబ్ క్యాలెండర్ విడుదల చేసి నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పిస్తామని ఇచ్చిన హామీకూడా బుట్టదాఖ లైంది. దీంతో పట్టభద్రుల ఆగ్రహానికి సైతం గురికాక తప్పలేదు. 2024 సార్వత్రిక ఎన్నికల్లో 175కి 175 స్థానాలు గెలుస్తామని చెప్పుకుంటున్న అధికార పార్టీ నాయ కులకు తాజా ఫలితాలతో కొంత ప్రజాభిప్రాయంపై స్పష్టత వచ్చినట్లు తెలుస్తోంది. ఇప్పటికైనా పాలన నేర్చుకోకపోతే రాబోయే రోజుల్లో గుణపాఠం తప్పదని ఉద్యోగ, కార్మిక, ఉపాధ్యాయ ప్రజాసంఘాలు హితవు పలుకుతున్నాయి.

ఆశల బడ్జెట్ తలకిందులు

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్ జిల్లా ప్రజల ఆశలను తలకిందులు చేసింది. మరో ఏడాదిలో ఎన్నికలు రానున్నాయనే వాతావరణం ఉండటంతో ఈ బడ్జెట్‌కు ఓ ప్రత్యేకత ఉంది. జిల్లాలో ఫలితాలో ప్రభుత్వ మంతా వ్యక్తమ వుతాయనే అభిప్రాయం సర్వత్రా వ్యక్తమవుతోంది. జిల్లాల పునర్విభజన తర్వాత ఉమ్మడి జిల్లాలో అనేక సమస్యలు తిష్ట వేశాయి. గతంలో ప్రారంభించిన అనేక ప్రాజెక్టులు పెండింగ్‌లో ఉన్నాయి. ప్రాజెక్టులకు పూర్తి స్థాయిలో నిధులు కేటాయించటంలో ప్రభుత్వానికి చిత్తశుద్ధి కొరవ డింది. అత్యధిక మంది ఉపాధి పొందుతున్న వ్యవ సాయ రంగానికి మొండి చేయి చూపించింది. సాగునీటి ప్రాజెక్టు లను పూర్తిగా విస్మరించటంతో ప్రజల్లో వ్యతిరేకత వ్యక్తమ వుతోంది. జిల్లాలో కీలకమైన సర్ ఆర్థర్ కాటన్ బ్యారేజీ ఆధునీకరణ పనులకు గతంలో కేటాయించిన రూ.61 కోట్లు ఇప్పటికీ వెచ్చించలేదు. తాజా బడ్జెట్‌లో కేటాయింపుల ప్రస్తావనే లేకపోవటం ప్రభుత్వ చిత్తశుద్ధిని ప్రశ్నార్ధకం చేస్తుందని రైతు సంఘాలు మండిపడు తున్నాయి. కాల్వల ఆధునీకరణ లేకపోవటంతో ప్రతి ఏటా రబీలో పంటలు బీడువారిపోతాయందటంలో రైతులు ఆందోళన బాట పడుతున్నారు. రైతు పక్షపాత ప్రభుత్వం అంటూనే.. నీటి వనరుల నిర్వాహణపై దృష్టి సారించక పోవటం, గోదావరి నది పరివాహకంలో నిధులు కేటాయించకపోవటం విస్మయానికి గురి చేస్తోంది.

విద్యార్థుల్లో టెన్షన్.. టెన్షన్..

విద్యార్థులకు పరీక్షలు మొదలవటంతో సర్వత్రా టెన్షన్ వాతావరణం నెలకొంది. ఓ వైపు ఉపాధ్యాయులు, మరోవైపు తల్లిదండ్రుల్లోనూ ఉత్కంఠ తప్పడం లేదు. కరోనా విజృంభణ నేపథ్యంలో అమలు చేసిన లాక్‌డౌన్ తర్వాత 2022-2023 విద్యా సంవత్సరం పూర్తి స్థాయి తరగతులు జరిగాయి. పదో తరగతి,

ఇంటర్మీడియెట్ ఫలితాల్లో గతేడాది జిల్లా పూర్తిగా వెనుకబ డిన విషయం విదితమే. తాజాగా ఇంటర్ పరీక్షలు ప్రారంభం అయ్యాయి. పదో తరగతి విద్యార్థులకు ప్రీ ఫైనల్ పరీక్షలు జరుగుతున్నాయి. ఈ పరీక్షల నిర్వహణలో అధికార యంత్రాంగం చేసిన ఏర్పాట్లలో అక్కడక్కడా అపసృతులు వ్యక్తమవుతున్నాయి. వసతులు, సౌకర్యాలు కల్పించటంతో ఇబ్బందులు తలెత్తుతున్నాయి. దీంతో విద్యార్థులకు సమస్యల నడుమే పరీక్షలకు హాజరవు తున్నారు. ఇంటర్మీడియెట్, పదో తరగతి ఫలితాలలో గత పరస్థితులు పునరావృతం కాకుండా మంచి ఫలితాలు రావాని విద్యార్థులతో పాటు తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల లోనూ ఆకాంక్ష వ్యక్తమవుతోంది. వారి ఆకాంక్షలకు తగ్గటు గానే మంచి ఫలితాలు సాధిస్తారనే ఆశాభావం వ్యక్తమవుతోంది.

వర్షం టెన్షన్... టెన్షన్...

అకాల వర్షాలు రైతులను ఆందోళనకు గురి చేస్తున్నాయి. జిల్లా వ్యాప్తంగా రబీ సాగు కొన్ని చోట్ల వరి పొట్ట దశలో ఉండగా మరి కొన్ని చోట్ల కోత దశకు చేరింది. ఈ పరిస్థితుల్లో అకాల వర్షాలు కురవటం సర్వత్రా ఆందోళన వ్యక్తమవుతోంది. మెట్ట, డెల్టాలోని శివారు రైతులు గత కొన్ని రోజులుగా సాగునీరు లేక ఇబ్బందులు పడుతున్న విషయం విధితమే. తాజా వర్షాలు అక్కడి రైతులకు కొంత ఊరట ఇచ్చాయనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

వేసవిలో సాగు, తాగునీటి సరఫరాకు చర్యలు

ప్రజాశక్తి - కాకినాడ

రానున్న వేసవికాలంలో సాగు, తాగునీటి సమస్యలు ఎదురుకాకుండా నిర్దిష్ట ప్రణాళికలను అమలుచేసేలా అధికారులు చర్యలు చేపట్టాలని జిల్లా ప్రజాపరిషత్ ఛైర్మన్ విప్పర్తి వేణుగోపాలరావు అధికారులను ఆదేశించారు. శనివారం కాకినాడ జడ్‌పి కార్యాలయంలో జరిగిన స్థాయీ సంఘాల సమావేశంలో జడ్‌పి ఛైర్మన్ విప్పర్తి వేణుగోపాలరావు, వైస్ ఛైర్మన్ బుర్రా అనుబాబు వివిధ స్థాయీ సంఘాల సభ్యులు, సంబంధిత శాఖల అధికారులు హాజరయ్యారు. ఆర్థిక, ప్రణాళిక, గ్రామీణాభివృద్ధి, విద్య, వైద్యం, గ్రామీణ నీటి సరఫరా, పారిశుధ్యం, జగనన్న స్వచ్ఛ సంకల్పం, జాతీయ ఉపాధి హామీ పథకం, హౌసింగ్, గ్రామీణ అభివృద్ధి తదితర అంశాలలో ఇప్పటివరకు జరిగిన పురోగతి, కొత్తగా ప్రతిపాదించిన పనులు, సభ్యులు లేవనెత్తిన అంశాలపై సంబంధిత శాఖల అధికారులు తీసుకున్న చర్యలపై చర్చించారు. అనంతరం ఛైర్మన్ వేణుగోపాలరావు మాట్లాడుతూ ఏడు స్థాయీ సంఘాల సమావేశాలు ఆయా సంఘాల ఛైర్‌పర్సన్ల అధ్యక్షతన జరిగాయని తెలిపారు. సంఘాల సభ్యులు.. అధికారులతో వివిధ అంశాలపై చర్చించారన్నారు. ప్రధానంగా గ్రామీణ నీటి సరఫరా, రహదారులు, వ్యవసాయం, విద్య వైద్య, పంచాయతీరాజ్ తదితర అంశాలపై చర్చించారన్నారు. వేసవిలో సాగు, తాగునీరు సరఫరాకు పటిష్ట ప్రణాళికతో గ్రామీణ నీటి సరఫరా, వ్యవసాయం, ఇరిగేషన్ శాఖల అధికారులు సమన్వయంతో వ్యవహరించేలా ఆదేశించామన్నారు. గ్రామాల్లో ఉన్న మంచినీటి ట్యాంకులను అన్నిటిని శుభ్రం చేసుకుని నీటితో నింపేలా,

సమావేశంలో మాట్లాడుతున్న జడ్‌పి ఛైర్మన్ వేణుగోపాలరావు

పంటలు పండించే రైతులకు సాగునీటి సమస్యలు ఎదురు కాకుండా నీటి ప్రవాహం సక్రమంగా ఉండేందుకు కాలువలను శుభ్రం చేసే చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఏప్రిల్‌లో జరుగనున్న పదోతరగతి పరీక్షలకు ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని ఆయన అధికారులకు సూచించారు. జిల్లా పరిషత్ ఆధీనంలో కాకినాడ రామారావు పేట టౌన్ రైల్వే స్టేషన్ సమీపంలో గల జిల్లా పరిషత్ కళ్యాణ మండపం అందరికీ అందుబాటులో ఉండేవిధంగా గతంలో ఉన్న అద్దె రుసుము సవరించామని వేణుగోపాలరావు తెలిపారు. ఈ సందర్భంగా సవరించిన ధరతో కూడిన కరపత్రాన్ని ఛైర్మన్, సీఈవో, జడ్‌పిటిసి సభ్యులతో కలిసి విడుదల చేశారు..

- వ్యవసాయ స్థాయీ సంఘం (వ్యవసాయం) ఛైర్మన్, జిల్లా పరిషత్ వైస్ ఛైర్మన్ బుర్రా అనుబాబు అధ్యక్షతన వ్యవసాయ శాఖకు సంబంధించిన అంశాలపై చర్చించారు. జిల్లాలో వ్యవసాయ శాఖ ద్వారా రైతులకు కల్పిస్తున్న సదుపాయాలు, ఈ-క్రాప్ నమోదు, ధాన్యం కొనుగోలు, మూడో పంటపై రైతులకు అవగాహన కల్పించడం వంటి అంశాలపై వ్యవసాయ అధికారులు సభ్యులకు వివరించారు. ఈ సందర్భంగా అనుబాబు మాట్లాడుతూ రబీ సీజన్ అనంతరం మూడో పంటగా అపరాలు, పచ్చి రొట్టలు సాగు చేసే విధంగా రైతులను ప్రోత్సహించా లన్నారు. అన్ని రైతు భరోసా కేంద్రాల్లో 50 శాతం సబ్సిడీపై అవసరమైన విత్తనాలు రైతులకు అందిస్తున్నట్లు ఆయన తెలిపారు.

- స్త్రీ, శిశు సంక్షేమం స్థాయీ సంఘం ఛైర్మన్ రొంగల పద్మలత అధ్యక్షతన జరిగిన సమావేశంలో అంగన్వాడీ భవనాల నిర్మాణం, చిన్నారులకు పౌష్టికా హారం సరఫరా, నాణ్యత తదితర అంశాలపై సభ్యులు ఐసీడీఎస్ అధికారు లతో కలిసి చర్చించారు.

- గ్రామీణ అభివృద్ధికి సంబంధించి తాగునీరు కొరత ఉన్న ప్రాంతాల్లో ట్యాంకర్లతో తాగునీరు సరఫరా చేయడం జరుగుతుందని, గ్రామాల్లో పారిశుధ్య వ్యవస్థను బలోపేతం చేయడంతో పాటు కుక్కల బెడద నియంత్రిం చేందుకు అవసరమైన చర్యలు చేపడుతున్నట్టు డీపీవో ఆర్.విక్టర్ సభ్యులకు వివరించారు.

- జాతీయ ఉపాధి హామీ పథకానికి సంబంధించి ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా పని దినాలు ప్రజలకు కల్పించనున్నట్టు డ్వామా పీడీ ఎం.వెంకటలక్ష్మి వివరించారు.

- ఏజెన్సీ, ఇతర ముంపు మండలాల సమస్యలపై సంబంధిత అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టి త్వరితగతిన పరిష్కరించాలని ఏజెన్సీ మండలాల జడ్‌పిటిసి సభ్యులు అధికారులను కోరారు. సమావేశంలో జడ్‌పి సీఈవో ఎన్‌వివి సత్యనారాయణ, డిప్యూటీ సిఇఒ ఎ.రమణా రెడ్డి, ఎఒ ఎం.బుజ్జి బాబు హౌసింగ్, డీఆర్‌డీఏ, ఇరిగేషన్, వ్యవసాయం, గ్రామీణ నీటి సరఫరా, విద్యా, వైద్యం, రోడ్డు భవనాల, పంచాయతీ రాజ్ తదితర శాఖలకు చెందిన కాకినాడ, డా.బీఆర్ అంబేద్కర్ కోనసీమ, తూర్పుగోదావరి, అల్లూరి సీతారామరాజు జిల్లాలకు చెందిన అధికారులు తదితరులు పాల్గొన్నారు.

గ్యాస్ సిలిండర్ లీకై ఇల్లు దగ్ధం

ప్రజాశక్తి- యు.కొత్తపల్లి

ఎండపల్లి గ్రామంలో గ్యాస్ బండ లీకై తాటాకు ఇల్లు పూర్తిగా దగ్ధమైంది శనివారం ఉదయం ఇంట్లో ఉన్న చిన్న పిల్లవాడిని చూసుకుంటున్న సమయంలో వంటగది నుండి గ్యాస్ లీకై ఒక్కసారిగా మంటలు వ్యాపిం చాయని తన బాబుని తీసుకుని బయటికి వచ్చినట్లు కొండ చంటిబాబు భార్య తెలిపింది. మంటలు పూర్తిస్థాయిలో వ్యాపించడంతో సంఘటన స్థలానికి అగ్నిమాపక సిబ్బందిచేరుకుని మంటలను అదుపు చేశారు కానీ అప్పటికే తాటాకు ఇల్లు పూర్తిగా దగ్ధమైంది. ఇంట్లో రూ.4 లక్షలు, ఐదు కాసుల బంగారం, గృహోపకరణాలు మంటల్లో కాలిపోయినట్లు బాధితులు తెలిపారు. పిఠాపురం ఎంఎల్ఎ పెండం దొరబాబు ఆదేశాలతో ఎంపిపికారే సుధా శ్రీనివాస్ సంఘటన స్థలానికి చేరుకొని బాధిత కుటుంబానికి రూ.10 వేలు ఆర్థిక సహాయాన్ని అందించారు. ప్రభుత్వం నుండి రావాల్సిన నష్టపరిహారాన్ని వచ్చే విధంగా కృషి చేస్తానని బాధిత కుటుంబానికి హామీ ఇచ్చారు.

నూతన ఆవిష్కరణలకు నాంది పలకాలి

ప్రజాశక్తి - కాకినాడ

యువ ఇంజనీర్లు సాంకేతిక విజ్ఞానాన్ని మెరుగుపర్చుకుని సమాజానికి ఉపయోగపడే నూతన ఆవిష్కరణలకు నాంది పలకాలని జెఎన్‌టియుకె ఉపకులపతి జివిఆర్.ప్రసాదరాజు పిలుపునిచ్చారు. జెఎన్‌టియుకె ప్రాంగణంలో ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ (ఈఈఈ), ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్స్ ఇంజనీరింగ్ (ఈసిఈ), మెకానికల్ ఇంజనీరింగ్ (ఎంఈ) విభాగాల వారు జెఎన్ టియుకె డిజైన్ ఇన్నోవేషన్ సెంటర్ సహకారంతో జాతీయస్థాయి సింపోజియం టెక్‌ఫెస్ట్‌ను శనివారం అలూమ్ని ఆడిటోరి యంలో నిర్వహించారు. ఈఈఈ ఫెస్ట్‌ను ఎన్ కర్సో-2K23, ఈసిఈ ఫెస్ట్‌ను ఎస్పార్క్స్-2K23, మెకానికల్ ఇంజనీరింగ్ ఫెస్ట్‌ను టార్క్-2K23గా ప్రారంభించారు. ముఖ్యఅతిథిగా ఉపకులపతి ప్రసాదరాజు, ప్రత్యేక అతిథులుగా ఓఎసి డి.కోటేశ్వరరావు, డిఇ బి.బాలకష్ణ, యుసిఇకె ప్రిన్సిపాల్ ఎం.హెచ్.ఎం.కష్ణప్రసాద్, వైస్ ప్రిన్సిపాల్లు యు.వి.రత్నకుమారి, కె.మీరా హెబ్ పాల్గొన్నారు. మూడు విభాగాల డైరెక్టర్లు కె.రవీంద్ర, ఎన్.బాలాజీ, ఎన్.మోహన్ రావు, ఫ్యాకల్టీ కో-ఆర్డినేటర్లు డాక్టర్ ఎన్.సుమతి డాక్టర్ వి.జయప్రసాద్, డాక్టర్ వి. కళ్యాణ్ మనోహర్, డా.కె.రమాదేవి, డాక్టర్ ఆర్.మధులు హాజరై జ్యోతి ప్రజ్వలన అనంతరం మూడు విభాగాల సావనీర్లను, సిడిలను విడుదల చేశారు. అనంతరం టెక్ ఫెస్ట్ భాగంగా విద్యార్థులకు వర్క్‌షాప్, ప్రాజెక్టు, పేపర్ ప్రజంటేషన్, పోస్టర్ ప్రజంటేషన్, స్పాట్ ఈవెంట్స్, టెక్నికల్ క్విజ్లు నిర్వహిం చారు. కార్యక్రమంలో డైరెక్టర్లు, విభాగాధిపతులు, అధ్యాపకులు, ఫ్యాకల్టీ కో-ఆర్డినేటర్లు, స్టూడెంట్ కో-ఆర్డినేటర్లు, యుసిఇకె, అనుబంధ కళాశాలల విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

సావనీర్లను, సిడిలను విడుదల చేస్తున్న ఉపకులపతి ప్రసాద్ రాజు, అధ్యాపకులు

బాలుని అపహరించిన నిందితుల అరెస్ట్

ప్రజాశక్తి-మండపేట

జెడ్.మేడపాడు బస్ షెల్టర్ వద్ద బాలుడుని అపహరించిన ముగ్గురు నిందితులను పోలీసులు అరెస్ట్‌చేశారు. అపహరణ కేసును పోలీసులు ఛేదించి బాలుడిని తల్లిదండ్రులకు అప్పగించారు. రూరల్ ఎస్ఐ బల్లా శివకష్ణ శనివారం తెలిపిన వివరాలు ఇవి.. పంతాడి సూరిబాబు భార్య చిన్నారి వారి ఇద్దరు కుమారులతో కలిసి జడ్. మేడపాడు వంతెన వద్ద వున్న బస్ షెల్టర్ లో నివాసం ఉంటున్నారు. బుధవారం ఎవరు లేకపోవడం చూసి ప్రభు(3) అనే చిన్నారిని అపహరించుకుపోయారు. తల్లిదండ్రులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు రూరల్ పోలీసులు కేసు నమోదు దర్యాప్తు చేపట్టారు. నిందితులు రాజమహేంద్రవరం, ధవలేశ్వరానికి చెందిన వరద చంద్రమోహన్, నవుడు భవాని, తొండవరపు గౌతమి ఈ ముగ్గురు పేద పిల్లలను కిడ్నాప్ చేసి, వారిని వేరొకరికి అమ్మి ఎక్కువ డబ్బులు సంపాదించాలని ఉద్దేశంతో బాలుడిని కిడ్నాప్ చేశారు. నిందితులు రాజమహేంద్రవరం రైల్వే స్టేషన్ నుండి విజయవాడ తీసుకుని వెళ్లి బాలుడుని అక్కడ అమ్మాలని తమకు వచ్చిన సమాచారంతో ముగ్గురిని అదుపులోనికి తీసుకున్నామని పోలీసులు తెలిపారు. వారి వద్ద నుంచి మూడు సెల్ ఫోన్లు, కిడ్నాప్ కి ఉపయోగించిన బైక్ ను స్వాధీనం చేసుకున్నారు.బాలుడిని సురక్షితంగా తల్లిదండ్రులకు అప్పగించారు. నిందితులను కోర్టులో హాజరుపరచగా కోర్టు రిమాండ్ విధించినట్లు తెలిపారు.

లారీ ఢీకొని సచివాలయ ఉద్యోగి మృతి

ప్రజాశక్తి-గోపాలపురం

విధులు ముగించుకొని తిరిగి ఇంటికి వెళ్లే క్రమంలో కరిచర్లగూడెం మాతంగమ్మ మెట్ట వద్ద శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో సచివాలయ ఇంజినీరింగ్ అసిస్టెంట్ మృతి చెందాడు. వివరాలు ఇవి.. గోపాలపురం మండలంలోని భీమోలు గ్రామ సచివాలయంలో ఇంజినీరింగ్ అసిస్టెంట్‌గా దేవరపల్లి నవీన్ విధులు నిర్వహిస్తున్నారు. శనివారం గోపాలపురంలో ఇంజినీరింగ్ అసిస్టెంట్ రిసెప్షన్‌కు హాజరై అనంతరం విధులు ముగించుకుని తన ఇంటికి జంగారెడ్డిగూడెం కారులో వెళుతున్నాడు. ఈ సమయంలో కోదాడ నుంచి వైజాగ్ సిమెంటు లోడుతో వెళుతున్న లారీ ఎదురుగా వస్తున్న ఇంజినీరింగ్ అసిస్టెంట్ కారును ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో నవీన్ సంఘటన స్థలంలోనే మృతి చెందారు. నవీన్ మృతదేహాన్ని గోపాలపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. నవీన్ కు వివాహమై ఏడేళ్ల వయసుగల కుమారుడు ఉన్నాడు. సంఘటనపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

రోడ్డు ప్రమాదంలో విద్యార్థులకు తీవ్ర గాయాలు

ప్రజాశక్తి -దేవరపల్లి

యర్నగూడెంలో శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో విద్యార్థులు తీవ్ర గాయాలయ్యాయి. స్థానిక సెయింట్ జోసెఫ్ స్కూల్లో టెన్త్ చదువుతున్న నలుగురు విద్యార్థులు స్కూల్లో జరగనున్న ఫేర్‌వల్ డేకు హాజరయ్యే సమయంలో.. యర్నగూడెం నుంచి దేవరపల్లి వైపు మోటార్ సైకిల్‌తో వెళుతూ ముందు వెళ్తున్న ఆటోను ఢీకొన్నారు. ఈ ప్రమాదంలో నలుగు విద్యార్థులకు గాయాలయ్యాయి. వీరిలో ఒకరు పరిస్థితి విషమంగా ఉంది. వీరిని ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

బంగారం, నగదు చోరీ కేసులో నిందితుల అరెస్ట్

ప్రజాశక్తి-ఐ.పోలవరం

బంగారం వస్తువులు, నగదు చోరీచేసిన ఇద్దరు నిందితులను పోలీసులు శనివరాం అరెస్ట్‌చేశారు. వివరాలు ఇవి.. మురమళ్ల గ్రామ పంచాయతీ పరిధిలో కాళేవారి వీధిలో ఉంటున్న కాలేమని కళావతి, చింతలపూడి గోగులమ్మకు ఇద్దరు వ్యక్తులు ఈ నెల 13న జ్యూస్‌లో నిద్రమాత్రలు కలిపి ఇచ్చి బంగారు వస్తువులు, నగదు చోరీచేశారు. దీనిపై ఐ.పోలవరం ఎస్ఐ సిహెచ్.రాజేష్, కేసు నమోదు చేశారు. శనివారం యానాంనికి చెందిన ఇద్దరు నిందితులు గొల్లపల్లి జగదీశ్వరి, ఉండ్రు దుర్గాప్రసాద్ పట్టుకొని వారి వద్ద నుంచి 25 గ్రాములు బంగారం, రూ.7వేలు నగదు స్వాదీనం చేసుకున్నారు. నిందితులను అరెస్ట్ చేసి ముమ్మిడివరం కోర్టులో హాజరుపరచి, వారిని రిమాండ్‌కు తరలించడం జరిగిందని ఎస్ఐ తెలిపారు.

మత్స్యకార ఉత్పత్తులతో మహిళలకు ఉపాధి

ప్రజాశక్తి-కాట్రేనికోన

మత్స్యకార ఉత్పత్తులతో మహిళలకు ఉపాధి కలుగుతుందని జిల్లా మత్స్య శాఖాధికారి షేక్ లాల్ మహమ్మద్ అన్నారు. శనివారం బలుసుతిప్ప గ్రామ పంచాయతీ కార్యాలయంలో అటవీశాఖ, మత్స్య శాఖ ఆధర్వంలో మహిళలకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చేపల,రొయ్యల వినియోగం పెరగాలంటే, పచ్చళ్లుగా తయారు చేసి అమ్మకాలు చేయాలన్నారు. శిక్షణ పొందిన మహిళలు గ్రూపులుగా ఏర్పడితే ప్రభుత్వ పరంగా రుణ సదుపాయాలను కల్పిస్తామన్నారు. ద్వారపూడి ఎఫ్‌డిఒ విళ్ల రమణ రావు, ఎఫ్‌డిఒలు అనురాధ, కె. రామకష్ణ తదితరులున్నారు.

శ్రీనిధి పథకంతో మహిళలకు లబ్ధి

ప్రజాశక్తి-కాట్రేనికోన

స్త్రీ నిధి పథకం మహిళలకు లబ్ధిచేకూరుతుందని స్త్రీ నిధి మేనేజర్ కె.శివ కుమార్ తెలిపారు శనివారం కాట్రేనికోన మండల మహిళా సమాఖ్య కార్యాలయంలో వైఎస్ఆర్ ఆసరాపై ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా గ్రామ సంఘం సహాయకురాలు ఉద్దేశించి శివకుమార్ మాట్లాడుతూ మహిళలు అధిక వడ్డీలకు గురికాకుండా సెర్ప్, స్త్రీ నిధి ద్వారా రుణాలు పొంది ఆర్థిక అభివృద్ధి చెందాలన్నారు. అర్హత గల సంఘ మహిళలు ప్రయోజనం పొందవచ్చునని ఆయన తెలిపారు కార్యక్రమంలో ఐకెపి ఎపిఎం ఎమ్.వెంకటేశ్వర రావు, సిసి ఎమ్.విజయ లక్ష్మి, విఒఎలు దుర్గా, జ్యోతి, రుక్మిణీ, బేబీ, సరస్వతి, మంగ, సత్యజ్ఞాన కుమారి తదితరులున్నారు.

తాపేశ్వరంలో జగనన్న ఇళ్ల పరిశీలన

ప్రజాశక్తి-మండపేట

తాపేశ్వరంలో జగనన్న కాలనీలో నిర్మిస్తున్న ఇళ్లను ఎంపిపి ఉండమట్ల వాసు శనివారం పరిశీలించారు. కాలనీలో ఇల్లు నిర్మించుకున్న అందరికీ విద్యుత్ కనెక్షన్లు ఇచ్చి తాగునీటికి ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. కాలనీకి వెళ్లే రోడ్డు పనులు ఆదివారం ప్రారంభిస్తారన్నారు.

పాస్‌పోర్టు పడిపోయినది

తాళ్ళరేవు మండలం, కోరంగి గ్రామానికి చెందిన జగతాని కుమారి, భర్త: నూకరాజు, డో.నెం. 3-7/1, పెద్దబొడ్డు వెంకటాయపాలెం గ్రామ నివాసి అను నాకు చెందిన నా **పాస్‌పోర్టు నెం. P9989596** ది.10-03-2023 తేదీన తాళ్ళరేవు నుంచి కాకినాడ వెళ్ళు మార్గం మధ్యలో పడిపోయినది. కావున ఎవరికైనా దొరికిన ఎడల ఈ క్రింది అడ్రసు నందు తెలియపరచవలెను.

జగతాని కుమారి
భర్త: నూకరాజు, డో.నెం.3-7/1,
పెద్దబొడ్డు వెంకటాయపాలెం,
తాళ్ళరేవు మండలం, కాకినాడ జిల్లా.
సెల్: 90306 89439

మహారాజశ్రీ తాడేపల్లిగూడెం II ఎడిషనల్ సివిల్ జడ్జి వారి కోర్టులో
O.S. 307/2019 in I.A. No. 910/2019

తెలగరెడ్డి మహాలక్ష్మి అనే లక్ష్మణ్ అదరస్ -పిటీషనర్స్
మరియు
మాదేపల్లి శ్రీను / అదరస్ -రెస్పాండెంట్స్

పై నెంబరు దావా గ్రంధములో మీ పై అనగా
రెండవ రెస్పాండెంట్:
1. గోక పట్టాభిరామయ్య, తండ్రి: జి.ఎస్.ఆర్. ఆంజనేయులు, C/o. రామాలయం గుడి దగ్గర, పందలపర్రు గ్రామము, నిడదవోలు మండలం, తూర్పు గోదావరి జిల్లా.

అను వారిపై తెలగరెడ్డి మహాలక్ష్మి అనే లక్ష్మణ్ / అదర్స్ ఒరిజినల్ సూట్‌లో నోటీసులు పంపినను మీరు తీసుకొనకుండా తప్పించుకొనుచున్నందున ఈ పేపరు పబ్లికేషను ద్వారా మీకు నోటీసులు అందజేయుటకు కోర్టు వారు ఉత్తర్వులు ఇచ్చినందున ఈ ప్రకటన వేయడమైనది. పై దావా **ది.31-03-2023న** వాయిదా వేసినందున మీరు స్వయంగా లేదా న్యాయవాది ద్వారా గాని పై కోర్టుకు **ఉదయం 10.30 ని॥లకు** హాజరు అయి మీ యొక్క జవాబును సమర్పించుకొనవలెను. లేని యెడల మీరు పరోక్షమున తీర్మానించడమగునని తెలియపరచడమైనది.

ముత్తా రామారావు
సెల్: 9441171612
జి.సాయికృష్ణ ప్రసాద్
సెల్: 9848377977
తాడేపల్లిగూడెం
తేది:18-03-2023

యానాం వార్తలు

లోతట్టు ప్రాంతాలను పరిశీలిస్తున్న ఆర్ఎఒ మునిస్వామి

యానాంలో కుండపోత వర్షం..

ప్రజాశక్తి - యానాం

యానాంలో శనివారం కురిసిన భారీ వర్షానికి యానాం రోడ్లు చెరువులను తలపిస్తున్నాయి.భారీ వర్షానికి నియోజకవర్గ లోతట్టు కాలనీలు జలమయ మయ్యాయి. ప్రధాన రహదారులైన హై స్కూల్ రోడ్ , విష్ణాలయం వీధి,పిల్లారాయ వీధి ,జిక్రియా నగర్,చిన్న సెంటర్లలో భారీగా వర్షం నీరు చేరింది.యుకెవి నగర్ లో వర్షపు నీరు డ్రెయినేజీ మురుగు నీరు ఏకమై ఇండ్ల ముందు ప్రవహించింది. పిల్లారాయ స్వామి ఆలయం లోపలికి భారీగా వర్షం నీరు చేరింది. ఈ భారీ వర్షం కారణంగా మధ్యాహ్నం స్కూల్‌లు సెలవు ప్రకటించారు. లోతట్టు ప్రాంతాలను ఆర్ఎఓ మునుస్వామి వెళ్లి పరిశీలించారు. సంబంధిత అధికారులు రహదారుల్లో నీరు లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అనంతరం యానాంలో ఉన్న ఆయా మంచినీటి చెరువుల నీటిమట్టాన్ని అధికారులతో కలిసి ఆయన పరిశీలించారు.

మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలి

యువత మద్యం మత్తుపదార్థాలకు బానిసలై భవిష్యత్తును నాశనం చేసుకుం టు న్నారని యానాం చైల్డ్ లైన్ కోఆర్డినేటర్ కె శ్రీనివాస్ అన్నారు.శనివారం స్థానిక బీచ్ రోడ్ లో ఉన్న చైల్డ్ లైన్ ఆఫీస్ నందు ఏఎన్ఎం,ఆశ వర్కర్లకు మత్తు పదార్థాలు తీసుకుంటున్న యువతను ఏ విధంగా గుర్తించాలనే అంశంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. యువత డ్రగ్స్ కి బానిసలుగా మారుతున్నారని, 15 నుండి 35 వయసు గల మధ్య యువకులే ఎక్కువగా డ్రగ్స్ కు అలవాటు పడిన వారికి ఆకస్మికంగా వారి శరీరంలో ఊహించని మార్పులు సంభ వించి అనేక ఆలోచనలు వస్తాయని అలాంటి వారిని గుర్తించి మార్చే ప్రయత్నం చేయాలని కోరారు. యానాం ఆరోగ్య శాఖ సిబ్బంది,జివివిఎస్ తాతారావు, చైల్డ్ లైన్ సిబ్బంది కె దేవి శ్రీదేవి, హెచ్ నూకరత్నం, ఎం గీత, పవన్, దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.

ప్రశాంతంగా నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్‌షిప్ పరీక్ష

యానాం నియోజకవర్గంలో స్థానిక రాజీవ్ గాంధీ ప్రభుత్వ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్షిప్ పరీక్ష శనివారం నిర్వహించినట్లు సిఎస్ వి నాగ నళిని కుమారి తెలిపారు. ఈ పరీక్షకు వివిధ ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలలలో 8వ తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులు సుమారు 117 మంది హాజరయ్యారని అన్నారు. ఈ పరీక్ష పుదుచ్చేరి నుండి వచ్చిన అనిమిల్లి రామలింగేశ్వర రావు, కర్రీ భవాని ప్రసాద్ నేతత్వంలో జరిగిందని, ప్రాంతీయ విద్యాశాఖ అధికారి పంపన లక్ష్మణ ప్రవీణ్ పరీక్షా కేంద్రాలను దగ్గరుండి పర్యావేక్షించినట్టు తెలిపారు.

మహారాజశ్రీ కొవ్వూరు ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
E.P.No.5/2022 in O.S.No.43/2007

Between
DHR: శ్రీ గుడివాడ నరసింహారావు, S/o సత్యనారాయణ మూర్తి, హిందూ, వయస్సు 75 సం॥, పురుషుడు, వ్యాపారం, రామ్ నగర్, ఉమెన్స్ కాలేజీ రోడ్డు, నిడదవోలు, నిడదవోలు మండలం, తూర్పుగోదావరి జిల్లా...NDDJCJC
AND
JDRS :1) శ్రీ మద్దుల దుర్గారావు, S/o విశ్వనాథం, హిందూ, వయస్సు 57 సం॥, పురుషుడు, వ్యాపారం, మునిపల్లి, నిడదవోలు మండలం, తూర్పుగోదావరి జిల్లా...NDDJCJC
2) శ్రీ మద్దుల తిరుపతేశ్వర రావు, S/o విశ్వనాథం, హిందూ, వయస్సు 48 సం॥, పురుషుడు, వ్యాపారం, మునిపల్లి, నిడదవోలు మండలం, తూర్పుగోదావరి జిల్లా...NDDJCJC

యా నెంబరుతో Notice కోర్టు ద్వారా, Regd Post ద్వారాను JDRS కు అనేక పర్యాయములు పంపించినన్నూ అమలు జరుగనందున శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం యా ప్రకటన వేయడమైనది.

యా నెంబరులో 1వ JDR అయిన శ్రీ మద్దుల దుర్గారావు, S/o విశ్వనాథం, మునిపల్లి 2వ JDR అయిన శ్రీ మద్దుల తిరుపతేశ్వర రావు, S/o విశ్వనాథం మునిపల్లి అనువారు **ది.27-3-2023వ తేదీ ఉదయం 10.30లకు** శ్రీ కోర్టు వారు పిలిపించే టైముకు స్వయంగా కాని, ప్లీడరు గారి ద్వారా కానీ హాజరై ఆక్షేపణలు వున్న యెడల తెలియపరచుకోవలెను. లేనియెడల Exparteగా పరోక్షమున తీర్మానించబడును.
వాయిదా 27-3-2023.

P.Venkanna Babu
Adocate
Nidadavole, E.G.Dt
Cell : 93476 26143

వేలం ప్రకటన
మహారాజశ్రీ పిఠాపురం ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జివారి కోర్టులో
E.P. 25/2017 in O.S. 170/2016

Between:
జవ్వాది సత్యనారాయణ ...డిక్రీహోల్డర్
మరియు
1) పాలిక అబ్బాయి
2) పాలిక సరస్వతి ...జడ్జిమెంటెడెట్టర్స్

పై నెంబరు గల కేసులో జె.డి.ఆర్స్ నుండి డిక్రీహోల్డర్‌కు రావలసిన బాకీగాను జె.డి.ఆర్స్ తాలూకు ఈ దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తిని **ది. 21-03-2023వ తేదీన ఉదయం గం. 10-30 ని॥ల** నుండి యుక్తిసారం షరతులకు లోబడి పై కోర్టువారి ఎదుట వేలం వేయబడును. సదరు షెడ్యూలు దాఖలా ఆస్తిని ఎవరైనా పాడదలచిన వారు **ది. 21-03-2023వ తేదీ ఉదయం గం. 10-30 ని॥లకు** పై కోర్టు వారి ఎదుట హాజరు కావలెను.

షెడ్యూల్: తూర్పుగోదావరి జిల్లా (ప్రస్తుతం కాకినాడ జిల్లా), పిఠాపురం సబ్-రిజిస్ట్రీ, పిఠాపురం మండలం, భోగాపురం (గ్రామం మరియు భోగాపురం గ్రామ పంచాయితీలోని డో.నెం. 3-357 గల 800 చ॥అ॥ల పెంకుటి ఇల్లు మరియు దాని ప్రక్కనే చేర్చుకుని గల య. 0-60 సెంట్లు వ్యవసాయ భూమికి హద్దులు:
తూర్పు: కమిటీ హాల్; **దక్షిణం:** రోడ్డు; **పడమర:** మోరీ పెద్ద అప్పన్న గారి ఆస్తి; **ఉత్తరం:** కీర్తి అప్పారావు గారి భూమి.

పై హద్దుల మధ్యగల పెంకుటి ఇల్లు, వ్యవసాయ భూమి వేలం వేయబడును.
DHr విలువ : రూ. 1,50,000/-
అమీనా విలువ : రూ. 3,00,000/-
MVC విలువ : రూ. 17,49,000/-

పి.వి.ఎస్.ఆర్. మూర్తి, అడ్వకేట్
డో.నెం. 4-2-133, కుచిపాటి వీధి, పిఠాపురం. సెల్: 9848006149
పిఠాపురం. ది.13-3-2023

మహారాజశ్రీ 4వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టు :: కాకినాడ
I.A.No. 772/2022
in A.S.No. 45/2017

బిట్వీన్:
ముమ్మిడి సత్యశివరామకృష్ణ @ సతీష్ ...పిటీషనరు /అప్పిలెంట్
మరియు
బూరుగుపల్లి వెంకటరమణ అండ్ అదర్స్ ...రెస్పాండెంట్స్

టు: ఆర్-1: బూరుగుపల్లి వెంకటరమణ, తండ్రి: శేషారావు, వ్యాపారం, ఫ్లాట్ నెం. 1, త్రివేణి సంఘం అపార్ట్‌మెంటు, వెంకటనగర్, కాకినాడ.
ఆర్-2: పులుగుర్తి వెంకటేశ్వరి, భర్త: విజయకుమార్, గృహిణి, డో.నెం. 1-150, పెంకె వారి వీధి, తాళ్లరేవు గ్రామం, తాళ్లరేవు మండలం.

పై నెంబరు పిటీషనులో ఆర్1 మరియు ఆర్2 రెస్పాండెటుల్లు అయిన మీకు శ్రీ కోర్టు వారి ద్వారా ఎన్నిసార్లు నోటీసులు పంపినను తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టు వారు మీ హాజరు నిమిత్తం ది.04-04-2023కు వాయిదా వేసినారు. సదరు వాయిదా రోజున మీరు పై కోర్టు వారి ఎదుట ఉదయం గం॥ 10:30 ని॥లకు స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని హాజరై ఆక్షేపణలు ఏమైనా ఉంటే తెలియ జేసుకొనవలెను. లేనిచో పై పిటీషను మీ పరోక్షమందు తీర్మానించబడును.

వసుధ శ్రీనివాసు
తాడి వెంకటరెడ్డి
న్యాయవాదులు, కాకినాడ.
సెల్: 98486 54030